జిల్లా సరిహద్దులో ముమ్మరంగా తనిఖీలు

మాల్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

యాచారం, అక్టోబర్15: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రంగారెడ్డి-నల్లగొండ జిల్లా సరిహద్దు ప్రాంతమైన మాల్‌లో వాహనాల తనిఖీలను పోలీసులు మరింత ముమ్మరం చేశారు. సోమవారం నాగార్జున సాగర్ నుంచి హైదరాబాద్ రాకపోకలు సాగించే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. వాహనాల్లో డబ్బులు, ఇతర వస్తువులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. లెక్కకు మించి నగదు, బంగారం తీసుకెళ్ల వద్దని సీఐ సైదయ్య తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రవీందర్ దత్

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 15: అన్ని కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్ దత్ అన్నారు. ఆదివారం మర్రిపల్లి, తట్టిఅన్నారంతోపాటు మండలంలోని తారామతిపేటలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. దివ్యాంగులు, వృద్ధులు సైతం సులువుగా వచ్చి ఓటు హక్కు నమోదు చేసుకునేలా వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఓటర్లకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తుగా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలు ఏమిటో పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. పోలింగ్ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు

యాచారం, అక్టోబర్ 15: కారు చెట్టుకు ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తమ్మలోనిగూడ గేటు వద్ద నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగింది. సీఐ సైదయ్య కథనం ప్రకారం వివరాలు..నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన రఫీక్ (25) హైదరాబాద్ నుంచి వింజమూరులోని దర్గాకు కారులో వెళ్తున్నాడు. మండలంలోని తమ్మలోనిగూడ గేటు వద్దకు రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టింది. దీంతో అతడికి తీవ్ర గాయాలై కారులోనే మృతి చెందాడు. మృతుడు కారులో ఇరుక్కు పోయాడు. పోలీసులు, స్థానికులు రిస్క్ తీసుకొని మృతదేహాన్ని వెలికితీశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 15 : అబ్దుల్లాపూర్‌మెట్‌లో సోమవారం నుంచి 19వ తేదీ వరకు నాభిషిల బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు.

బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ ఖాయం

- పథకాలు, అభివృద్ధిని వివరించాలి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15: తెలంగాణలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేసిందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపామన్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, నోముల కృష్ణగౌడ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీలు కృపేశ్, నర్మద, జడ్పీటీసీలు జంగమ్మ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, నాలుగు మండలాలు, మున్సిపాలిటీల అధ్యక్ష, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించు బసవన్నా..

యాచారం : మండలంలోని నందివనపర్తి గ్రామంలో కొలువుదీరిన నందీశ్వరాలయంలో ఎన్నో ఏండ్లుగా వస్తున్న తన ఆనవాయితిని కొనసాగిస్తూ ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉన్న మహానంది, శివలింగాలకు ఆయన అభిషేకం నిర్వహించిన అనంతరం పూజలు నిర్వహించారు. నందీశ్వరుడి చెవిలో రానున్న ఎన్నికల్లో అంతా మంచి జరిగేలా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కోరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలకు మరోసారి భంగపాటు తప్పదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జంగమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్, ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి భాష, సర్పంచ్‌లు ఉదయశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేశ్, శంకర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, నాయకులు బిలకంటి శేఖర్‌రెడ్డి, చిన్నోళ్ల యాదయ్య, రాజు, యాదయ్యగౌడ్, ఖాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్

నేడు విస్తృత స్థాయి సమావేశం

సాయిశరణం ఫంక్షన్ హాల్‌లో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

కడ్తాల్, అక్టోబర్ 15 : మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మరోమారు కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైపాల్‌యాదవ్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్షా అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్పతీనాయక్, ఉప సర్పంచ్‌లు శారద, పాండు, వార్డు సభ్యులు శ్రీను, లక్ష్మణ్, శ్రీరాములు, నాయకులు శంకర్, సూర్యా, కిషన్, శ్రీను, చందర్, నరేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడ్తాల్ : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

మంచాల : ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. మంచాల మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చినయంటేనే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు గ్రామాల్లో కనిపిస్తారన్నారు. ప్రజల మధ్యనే ఉండి ప్రజల కోసం పనిచేసేది ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాత్రమేనన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎన్నికల్లో ప్రజలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, సహకార సంఘం చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి, నాయకులు బహదూర్, దండేటికార్ రవి, మొగిలి వెంకటేశ్, జంబుల కిషన్‌రెడ్డి, సుకన్య, బద్రినాథ్ గుప్తా, జానీపాషా, పున్నం రాము, గంట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్